www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 26, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తాం..

## రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి** ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూధన్ రెడ్డి,తూడి మేఘా రెడ్డి,నీటి పారుదల శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి శంకర సముద్రం రిజర్వాయర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పురోగతిలో ఉన్న,పెండింగ్ లో ఉన్న పాలమూరు రంగారెడ్డి,రాజీవ్ గాంధీ భీమా,మహాత్మా గాంధీ,జవహర్ నెట్టంపాడు,కోయల్ సాగర్,గట్టు వంటి నూతన సాగునీటి మిగతా 2లో..





# దళిత జర్నలిస్టుల వాటాకు కృషి చేద్దాం..

- దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్లెపల్లి లక్ష్మయ్య, ఆదం విజయ్ కుమార్‌కు ఆహ్వానం..



2వ పేజీలో..

# ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన యశస్విని రెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్) -సెప్టెంబర్ 25:

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల** యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, మండలంలోని చెర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ ల్యాబ్ లను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కంప్యూటర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలలో 12 కంప్యూటర్ ల్యాబ్‌లను అందించిన 850 మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించేందుకు కృషిచేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశేటి గారికి మిగతా 2లో..








# ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి,ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం,బ్రైట్




చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య,టిపిసిసి మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరుశాతం పూర్తి చేస్తాం..



(మొదటిపేజీ తరువాయి..)

ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.రాజీవ్ భీమా సాగునీటి ఎత్తిపోతల పథకంలోని శంకర సముద్రం అర్ అండ్ అర్ సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఇరిగేషన్ శాఖ అధికారులు పునరావాస కేంద్రాల ఏర్పాటు,సాగునీటి కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయం,ఎంత ఆయకట్టుకు నీరు అందించగలమన్న పూర్తి నివేదికలను సమర్పించాలని మంత్రి ఆదేశించారు.నివేదికలు అందిన వెను వెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు,సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఈఎన్ సి (జనరల్)అనీల్ కుమార్,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఈఈ కేశవ్ రావు,మధుసూదన్ రెడ్డి,డీ ఈ ఎల్ల స్వామీ,ఏ.ఈ అఖిల్,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్టుల వాటా కోసం కృషి చేద్దాం..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 25:**

దళిత జర్నలిస్టుల హక్కుల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు అన్నారు. సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను విజయవంతం చేయాలని, ఫోరం నేతలు పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బుద్ధవనం ప్రాజెక్టు మాజీ స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు వీరహత్ హలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం విజయ్ కుమార్ ల్ను కలిసి, దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బండారు రాజు మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గ్రేటర్ గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యదర్శి సాగర్, కార్యవర్గ సభ్యులు రాయుడు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానోపాధ్యాయులది పెద్దన్న పాత్ర..

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్..

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పాఠశాలల పరిరక్షణలో ప్రధానోపాధ్యాయులది పెద్దన్న వంటి పాత్ర అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన గెజిటెడ్ హెడ్ మాస్ట ర్ల కార్యవర్గాన్ని బుధవారం సాహితీ కళా వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు.స్థానిక బాలభవ న్లో జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు మార్గదర్శనం చేయడంలో ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన భూమిక పోషించాలని కోరారు. సమస్యల సాధనకు అందరినీ కలుకొని పోతూ అటూ బాధ్యతల నిర్వాహణలో ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయాలని శంకర్ గౌడ్ సూచించారు. వనపర్తి జిల్లా విద్యా వ్యవస్థను కాపాడేందుకు తామెప్పుడూ ముందుంటామని జి హెచ్ ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర చంద్ర శేఖర్ ,కే. మద్దిలేటి హామీ ఇచ్చారు.అనంతరం నూతన కార్య వర్గాన్ని కళా వేదిక ప్రతినిధులు శాలువా జ్ఞాపికల తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సూర చంద్ర శేఖర్,మద్దిలేటి, ఎం.శంకరయ్య,గణేష్ కుమార్, మంజులత, ఉమాదేవి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



# క్షణికావేశంలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 25:**

మండలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.స్థానికుల కథనం మేరకు మండల పరిధిలోని మాటేడు గ్రామానికి చెందిన ఎనమనగండ్ల సత్యనారాయణ (38) అనే వ్యక్తి గత కొంతకాలంగా త్రాగుడుకు బానిసగా మారి ఇంట్లో నిత్యం గొడవలు చేసేవాడని తద్వారా కుటుంబంలో కలహాలు జరుగుతున్న క్రమంలో బుధవారం క్షణికావేశంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నడు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# న్యూ హఫీజ్ పేట్ లేబర్ అడ్డా ఆర్‌టిఓ రోడ్డులో మార్చబడింది

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-(సెప్టెంబర్ 25):**

ప్రతిరోజూ హఫీజ్‌పేట గచ్చిబౌలి ప్రధాన రహదారి వద్ద వేచి ఉంటారు వారు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగిస్తున్నారు. పనిప్రదేశానికి వెళ్లడానికి సిగ్నల్‌లను అనుసరించకుండా రోడు దాటుతారు. కార్మికులు వేచిఉండటం ప్రజా రవాణా రహదారిని ఉపయోగించడంవల్ల వాహనాలు ప్రజలతో రహదారిబ్లాక్ అవుతుంది. దీని వల్లభారీట్రాఫిక్ జామ్ చిన్న ప్రమాదాలకు దారితీస్తుంది. ట్రాఫిక్ జామ్ ప్రమాదాలను నివారించడానికి నియంత్రించ డానికి మేము కార్మికకార్మికుల న్యూహఫీజ్‌పేట్ రోడ్ నుండి ఆర్ టిఓ కొండాపూర్ నోవాటెల్ హోటల్ రోడ్‌కి మార్చాము. ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా ప్రజలను కోరుతున్నాము.



# ప్రతిష్టాత్మకంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

- బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న

**నేటి ఫోకస్ న్యూస్, తార్నాక:**

ప్రతిష్టాత్మకంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న పేర్కొన్నారు. బుధవారం తార్నాక డివిజన్ 192 బూతు ప్రెసిడెంట్ మణికంఠ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న మాట్లాడుతూ చిరు వ్యాపారులు, యువత, నిరుద్యోగుల నుండి మంచి స్పందన వస్తుందని వారు తెలిపారు. ముఖ్యంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో పెద్ద సంఖ్యలో చేరుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం

## ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ సుగుణాకర్ రాజు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 25:**

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టు పాత్ర కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ ను శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి,రోగులకు పండ్లు, బెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న వ్యాధులను దృష్టిలో ఉంచుకొని దానికి తగ్గట్లుగా మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమన్నారు.ఔషధాల తయారీ,వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించడం, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వ చేయడం, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల అవగాహన కల్పించడం, మందుల దుష్ఫలితాల పట్ల సూచనలు చేయడం వంటి అనేక విషయాల్లో ఫార్మసిస్టుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. వ్యాధిని గుర్తించి దానికి తగిన మందును సూచించేవాడు వైద్యుడు అయితే, ఔషధ ఎంపిక, మోతాదు, వినియోగ విధానం, సమస్తము అవగాహన కల్పించేది ఫార్మసిస్టు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ రమేష్,డాక్టర్ శంకర్,డాక్టర్ మీరాజ్,డాక్టర్ జ్వలిత,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# దళిత జర్నలిస్టుల ఫోరం కరపత్రాలను ఆవిష్కరించిన టి.ఎన్ శ్రీనివాస్

- **టి.యు.డబ్ల్యూ.జె అధ్యక్షులు విరహత అలీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్‌లకు ఆహ్వానం**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 25:**

దళిత జర్నలిస్టుల హక్కుల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు అన్నారు. సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని, విరహత్ అలి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ లను కలిసి, దళిత జర్నలిస్టుల చైతన్య సభకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బండారు రాజు మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గ్రేటర్ గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యదర్శి సాగర్, కార్యవర్గ సభ్యులు రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# యువతపైనే దేశ భవిష్యత్తు

- ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 25:**

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, ఈ అభివృద్ధికి ప్రధాన కారణం యువశక్తని అన్నారు. దేశ జనాభాలో 45 శాతం మంది యువజనులే ఉన్నారని, ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదని, మన దేశ గతిని, భవిష్యత్తును అనుసంధానం చేయగల శక్తి యువతదే అని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ సమాజంలో జరిగే సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హక్కులు, చట్టాలపట్ల యువత సరైన అవగాహన అలవర్చుకోవాలని, వీటిపై సరైన పట్టు సాధించినప్పుడే సమాజానికి మరింత సేవ చేయడానికి వీలుంటుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో నడుస్తూ దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని వాలంటీర్లకు సూచించారు. తర్వాత స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమత డిగ్రీ కళాశాల డైరెక్టర్ రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకన్న, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. రామకృష్ణ, అధ్యాపకులు తండా హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్

గురువారం 26, సెప్టెంబర్ 2024







# గిరిజన సంక్షేమ శాఖలో డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపిక

- ప్రారంభించిన గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఫిరంగి
- క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలి
- ఆటలతో ఆరోగ్యం
- విజయ లక్ష్యంతో ముందుకు సాగాలి

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 25**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గిరిజన సంక్షేమ శాఖ గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి నాగర్కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డీఈవో శంకర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 1 రాములు పర్యవేక్షణలో గిరిజన సంక్షేమ శాఖ స్పోర్ట్స్ ఆఫీసర్ బీమ్లా నాయక్ ద్వారా అచ్చంపేట మరియు కల్వకుర్తి డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపికను చేయడం జరిగినది. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఫిరంగి మాట్లాడుతూ విద్యార్థులు మరియు క్రీడాకారులు స్నేహభావముతో ఆడుతూ మీ యొక్క క్రీడా ప్రతిభను కనబరిచి ఉన్నంత శిఖరాలకు చేరాలని అదేవిధంగా సెప్టెంబర్ 30న జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో రాణించే విధంగా అలాంటి క్రీడాకారులను ఎంపిక చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులను సూచించడం జరిగినది



అచ్చంపేట మరియు కల్వకుర్తి డివిజన్లను మొత్తము 600 మంది బాలబాలికలు పాల్గొనగా మొత్తము 8 ఆటల్లో అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలుగా క్రీడా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది. డివిజన్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులు 30 సెప్టెంబర్ 2024 రోజున నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎన్టీఆర్ మినీ స్టేడియం జరిగే జోనల్ లెవెల్ క్రీడా ఎంపికలకు రావలసిందిగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజు, రాజేందర్, రాములు, బాలస్వామి,తిరుపతమ్మ ,ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, మల్లేష్, భాస్కర్ మరియు వ్యాయామ



ఉపాధ్యాయులు దినసరి వర్కర్లు పాల్గొనడం జరిగినది.

# రైలు ఢీకొట్టి గొర్రెలు మృతి

**అండర్ పాసులు నిర్మించాలని రైల్వే అధికారులను కోరిన మహబూబాద్ ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్**

**ఫోకస్ న్యూస్, సెప్టెంబర్ 25:**

మహబూబాద్ నియోజకవర్గంలో మహబూబాద్ నుండి కేసముద్రం వెళ్ళు రైల్వే లైన్ మధ్యలో ఉన్నటువంటి గ్రామాలు అన్నారం , సార్వపురం గ్రామాల వద్ద రైల్వే అండర్ పాస్ లు లేకపోవడంతో రైతులు ప్రజలు పశువులు ట్రాక్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , అలాగే అటువైపు నుంచి వెళుతున్నటువంటి గొర్ల కాపరికి అలాగే గొర్రెలు రైలు ప్రమాదంలో మరణించగా, గొర్ల కాపర్లు వాపోతున్నారు రైతులు బిక్కుబిక్కుమంటూ రైలు ట్రాక్కు దాటడానికి భయప్రాంతులకు గురవు తున్నారు. కొన్ని సందర్భాల్లో ట్రాక్ దాటుతుండగా ప్రమాదాలు కూడా తరచూ సంభవిస్తూనే ఉన్నాయి కావున రైల్వే అధికారులు చొరవ తీసుకొని అండర్ పాసులు నిర్మించాలని సౌత్ సెంట్రల్ రైల్వే %ఠ=వీ% భారతిశ్ కుమార్ జైన్ నీ మర్యాద పూర్వకంగా కలిసి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులు కష్టాలను వివరించిన, మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ, డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారితో పాటుజిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి దీనికి సానుకూలంగా స్పందించించిన రైల్వే %ఠ=వీ% అధికారి భారతీష్ కుమార్ జైన్ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-సెప్టెంబర్ 25:**



వంగూరు మండల కేంద్రంలో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తేదీ 25 సెప్టెంబర్2024 నాడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు భాషా రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ముందు వరుసలో ఉందని ప్రజలు రాష్ట్రంలో స్వచ్ఛందంగా ఆన్లైన్లో బిజెపి సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కూడా ప్రతి బూతు స్థాయిలో వెళ్లి బిజెపి పార్టీ ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యత్వాలు అత్యధికంగా నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని అచ్చంపేట నియోజకవర్గంలో వంగూరు మండలం అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసి ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయాలని అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు అత్యధికంగా ఎన్నికయ్యే విధంగా కష్టపడాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు బి.ఆర్ ఎస్. పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగిశెట్టి నాగరాజు, జిల్లా కార్యదర్శులు సైదులు,శ్రీను నాయక్ గారుమండల అధ్యక్షులు ఖానాపూర్ భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శిలు సైదులు, జగన్మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సైదులు, నవీన్ రెడ్డి, వెంకటస్వామి, పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు





# మహిళ స్వశక్తితో ఆర్థిక పురోగతి సాధించాలి

- ప్రతీ మహిళకు ఆర్థిక సావలంబన అవసరం: ఎంపీ కడియం కావ్య

**జనగామ ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు-సెప్టెంబర్ 25:**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, సాధికారతకు పెద్ద పీట వేస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు ఆర్థికంగా సామజికంగా సాంకేతికంగా అభివృద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతీ మహిళా స్వశక్తితో ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బ్యాంక్ లింకేజీ, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగానే కాదు ఆరోగ్య పరంగా కూడా బలంగా ఉండాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మనం ఆరోగ్యాంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని అన్నారు. మహిళలు ఒకరిపై ఆధారపడకుండా ఎవరికీ వారు స్వశక్తితో ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలని అప్పుడే మనకంటూ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నూతంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటిన్‌లోని వంటకాలను స్వయంగా రుచి చుసిన ఎంపీ కావ్య రుచికరమైన, నాణ్యమైన వంటకాలను ప్రజలకు అందించాలని క్యాంటిన్ నిర్వాహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్, డిఆర్ డిఏ వసంత, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

